# ఓటు ప్రాముఖ్యత ప్రతీ ఒక్క పౌరుడు తెలుసుకోవాలి

**కొమురవెల్లి, జనవరి 25 (సిద్దిపేట పవర్)**




జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొమురవెల్లి మండలం, గురువన్నపేట గ్రామంలో గ్రామ పాలన అధికారి (GPO) బాలోజయ్య ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా యువత ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ల హక్కులు మరియు బాధ్యతలు గురించి అవగాహన కల్పించడంతో పాటు, తొలిసారి ఓటు హక్కు పొందిన యువతను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఎన్నికలో తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు.

# కంటోన్మెంట్ విలీన పోరాటం మరో స్వతంత్ర ఉద్యమం లాంటిదే

- **శ్రీగణేశ్ దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి గీతారెడ్డి..**

**సికింద్రాబాద్, జనవరి 25 ( సిద్దిపేట పవర్ ):**



కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజలపై చూపుతున్న వివక్షకు నిరసనగా, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌తో ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష ఆదివారం ఆరో రోజుకు చేరుకుంది. మాజీ మంత్రి గీతారెడ్డి దీక్ష శిభిరాన్ని సందర్శించి, ఎమ్మెల్యే దీక్షకు తన సంఘీభావం తెలిపారు. కంటోన్మెంట్ జీహెచ్ఎమ్సీ లో విలీనం కోసం చేసే పోరాటం మరో స్వతంత్ర ఉద్యమం లాంటిదే అని అన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్పర్సన్ వెన్నెల గద్దర్, టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రజలు చెల్లించిన రూ.1200 కోట్ల సర్వీస్ ఛార్జీలను కేంద్రం విడుదల చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. నామినేటెడ్ వ్యవస్థ ద్వారా రాచరిక పాలన కొనసాగించడం సరికాదన్నారు. కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్ష మేరకు బోర్డు విలీనానికి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# జింఖానా గ్రౌండ్‌లో ప్రధానమంత్రి ఖేలో ఇండియా క్రికెట్ పోటీలు

**సికింద్రాబాద్, జనవరి 25 (సిద్దిపేట పవర్):**




ప్రధానమంత్రి ఖేలో ఇండియా పోటీల్లో భాగంగా ఆదివారం సికింద్రాబాద్ జింఖానా మైదానంలో సనత్‌నగర్ టైగర్స్, గోల్డెన్ టైమ్స్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో సనత్‌నగర్ టైగర్స్ జట్టు ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన గోల్డెన్ టైమ్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సనత్‌నగర్ టైగర్స్ జట్టు 9.3 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. బ్యాటింగ్‌లో 22 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో రెండు వికెట్లు సాధించిన ఈనాడు సతీష్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. విజేత జట్టుకు సిటీ మీడియా కన్వీనర్ ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్ బహుమతులు అందజేశారు.

# మాణికేశ్వర్ నగర్ లో జాతీయ జెండా గద్దె కూల్చివేత

**సికింద్రాబాద్, జనవరి 25 ( సిద్దిపేట పవర్):**





సికింద్రాబాద్ మాణిక్యేశ్వర్ నగర్ లో నూతనంగా నిర్మించిన జాతీయ జెండా గద్దెను శనివారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించాలని మానికేశ్వర్ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 వాసులు నిన్న కొత్తగా జెండా గద్దెను నిర్మించారు. ఆదివారం ఉదయం కొత్తగా నిర్మించిన జెండా గద్దె కూలిపోయి ఉండటం చూసి స్థానికులు షాక్ తిన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# చేర్యాల ప్రాంత అభివృద్ధి కి నిధుల విడుదల

**చేర్యాల, జనవరి 25 (సిద్దిపేట పవర్)**



విద్యార్థుల భవిష్యత్తుకు భద్రత, మహిళల సాధికారత కొరకు చేర్యాల ప్రాంతానికి భారీగా నిధులు విడుదలయ్యాయి అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. చేర్యాల డివిజన్ పరిధిలోని 20 ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి చేర్యాల,కొమరవెల్లి, మద్దూరు, ధూల్మిట్ట మండలాల్లోని 20 పాఠశాలలకు మొత్తం 1,81,00,000 (ఒక కోటి 81 లక్షల రూపాయలు) మంజూరు అయ్యాయి అని తెలిపారు..అదే విధంగా చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, ధూల్మిట్ట మండలాల్లోని 78 SHG బృందాల భవనాల నిర్మాణానికి మొత్తం ₹7,30,00,000 (ఏడు కోట్ల 30 లక్షల రూపాయలు) మంజూరు అయ్యాయి అని తెలిపారు..

# సిద్ధిపేట మున్సిపల్ లో బడ్జెట్ దారి మళ్లీస్తున్నారు

- **ప్రైవేట్ సంఘాలకు మిగులు బడ్జెట్ ఎందుకు**
- **ప్రారంభం కాని పనులకు మిగులు బడ్జెట్ కేటాయింపు ఎలా..?**
- **మైనారిటీ, దళితులపై చిన్నచూపు ఎందుకు...?**
- **కాంగ్రెస్ నాయకులు మహేందర్, సాకి ఆనంద్, రియాజ్**

**సిద్దిపేట పవర్:**





సిద్ధిపేట మున్సిపాలిటీలో నిధులు దారి మళ్లుతున్నాయని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు అలకుంట మహేందర్, సాకి ఆనంద్, కౌన్సిలర్ రియాజుద్దీన్ లు ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు అత్తూ ఇమామ్ తో కలిసి మాట్లాడుతూ సిద్ధిపేట మున్సిపాలిటీ లో ఇష్టరీతిగా బడ్జెట్ కేటాయింపులు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణం లోని రెడ్డి సంక్షేమ సంఘంలో ఇప్పటికే ఫంక్షన్ లు చేయడం స్టార్ట్ అయ్యాయని కాని మున్సిపాలిటీ నుండి రూ 10 లక్షలు మిగులు బడ్జెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. అలాగే పట్టణం లోని 12 వార్డులో వ్యవసాయ క్షేత్రానికి రోడ్లు వేసుకోవడం సిగ్గు చేటన్నారు. కాలనిలో కొన్ని చోట్ల రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సొంత పొలానికి రోడ్లు వేయించుక్కవడం ప్రజల టాక్స్ ను దుర్వినియోగం చేయడమే అన్నారు. ఇప్పటికే మున్సిపల్ కి కోటి రూపాయల కరెంటు బిల్లు పెండింగ్ లో ఉందని. మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్ కుమ్మక్కయ్ ఆడుతున్నా నాటకాలని ఆరోపించారు.కోట్ల రూపాయలను పక్కదారి మళ్లీస్తున్నారన్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు సాకి ఆనంద్ మాట్లాడుతూ మున్సిపల్ లో జెనరల్ ఫండ్ అనేది 43 వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటీయించాలి... కాని గుళ్లకు. సంఘాలకు, మస్జీద్ లకు మేము వ్యతిరేకం కాదు కాని ఉద్దేశ్యం పూర్వకంగా కొన్ని సంఘాలకు నిధులు కేటీయించడం దారుణం అన్నారు. కుషాల్ నగర్ లో మాల స్మశానం వాటికకు ఒక్క రూపాయి నిధులు కేటీయించలేదని మండిపడ్డారు.. బీసీ, ఎస్సి ఎస్టీ ల గురించి ఆలోచన చేయడం లేదని మున్సిపల్ బడ్జెట్ అసలు కులం సంఘాలకు వాడకూడదన్నారు. ఎజెండా లో అంశాలు పెడుతూ ఎవరికి అర్థం కాకుండా దోచుకుంటున్నారని ఆరోపించారు. . ఇలాంటి విషయాలపై కమిషనర్ కూడా వత్తాసు పలుకడం దారుణం అన్నారు. 43 వార్డు ప్రజల టాక్స్ అభివృద్ధి కి వాడాలి కాని సంఘాలకు వాడడం రాజ్యాంగ విరుద్ధం ఇది మీ జాగిరు కాదని స్పష్టం చేశారు. 20 వ వార్డు కౌన్సిలర్ రియాజ్ మాట్లాడుతూ దళితులు, మైనార్టీ లు అంటే మున్సిపాలిటీ వారిఓయ్ అంత చులకన అని ప్రశ్నించారు..నిధులన్నీ కోమటి చెరువుకు కేటాయిస్తూ మిగతా వాటిని విస్మరించడం తాగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మదీనా ఫంక్షన్ హాల్ కు 25 లక్షలు ఇస్తా మంజూరు చేస్తామని కేవలం 10 ఇచ్చిచేతులు దులుపుకున్నారు. సిద్దిపేట లో కోమటి చెరువు తప్ప మిగతా అభివృద్ధి కనిపించడం లేదని. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సిద్దిపేట మైనారిటీ ల జనాభా ఎక్కువగా ఉందని ఇక్కడి యువత కోచింగ్ ల పేరిట హైదరాబాద్ కు వెళ్లకుండా ఇక్కడే మైనారిటీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెస్తానని తెలిపిన హరీష్ రావు ఇచ్చినం వాగ్దాణం ఏమి చేశారాని ప్రశ్నించారు. మైనారిటీ లు దళితులు అంటే చిన్నచూపు చూస్తున్నారని మండి పడ్డారు. పట్టణం లోని కొన్ని వార్డులకు మాత్రమే నిధులు కేటాయిస్తున్నారని వారికి అనుకూలం అయినా వార్డులకి మాత్రమే నిధులు కేటాయియించడం దారుణం అన్నారు.. మిగతా వార్డులపై ఎందుకంత వివక్ష అన్నారు.

# రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం..

- **ఓడిపోయిన అభ్యర్థులకు సన్మానం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు..**

**సిద్దిపేట జనవరి (25)**




రాజకీయాలలో గెలుపులు ఓటములు సహజంగానే ఉంటాయని సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ముదిరాజ్ సంఘం నాయకులు కొత్త ఎల్లం కొత్త శ్రీకాంత్ లు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి చెందిన గ్రామంలోని వార్డు సభ్యులకు ఆదివారం గ్రామ పెద్దమ్మ దేవాలయం వద్ద సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరూ గెలిచిన అభ్యర్థులకు సన్మానాలు నిర్వహిస్తే ఓడిన అభ్యర్థులకు సన్మానాలు నిర్వహించి మనోధైర్యాన్ని కల్పించడం పట్ల పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రయుధం

- **జగదేవపూర్ తహసీల్దార్ నిర్మల**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండల తహసిల్దార్ నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తధానంతరం మండలంలోనీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ బాలికాల పాఠశాల విద్యార్థులతో కలిసి రాజ్యాంగం కలిపించిన ఓటు హక్కు పై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ఒక వజ్రయుధమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తమ ఓటు హక్కు ను నమోదు చెసుకోవాలని ఇది భారత రాజ్యాంగం కలిపించిన హక్కు ప్రపంచ దేశాల కన్నా భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగం ప్రతి దేశం భారత రాజ్యాంగమును అనుసరించి ఆదర్శంగా తీసుకోనీ చట్టాలను కలిపించుకుంటాయని పేర్కొన్నారు.రాజ్యాంగం కలిపించిన ఓటు హక్కు ద్వారా తమ ప్రాంత అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ఆవరణలో అధికారులు సిబ్బంది గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు రెవెన్యూ అధికారులు నాయకులు బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి మాజీ కో అప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ వార్డు సభ్యులు బచ్చలి భాస్కర్ ఎండీ ఇస్మాయిల్ రాంచంద్రం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎండీ ఆసిఫ్ అలీ హాజీ పనుగట్ల వంశీ కె. బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.







# జగదేవపూర్ లో ప్రజలు ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలాజీ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చే ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం గ్రామ నాయకులతో కలిసి సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కో అప్షన్ సభ్యులు ఇక్బాల్ మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు వార్డు నెంబర్లు బచ్చలి భాస్కర్ ఎండీ ఇస్మాయిల్ అలీమ్ పాషా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.